క్లుప్తంగా

జీవకోనలో సెంట్రల్ లైట్ల పరిశీలన



సెంట్రల్ లైట్ల పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: జీవకోన మార్గంలో ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైట్ల పనులను మంగళవారం డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి పరిశీలించారు. సెంట్రల్ లైట్ల పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జీవకోనలో సీసీరోడ్లు లేని కాలనీలు కనిపించరాదని స్థానిక నాయకులకు, అధికారులకు సూచించారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లు, సీసీరోడ్ల నిర్మాణం, రోడ్ల సుందరీకరణ అభినయ్‌రెడ్డికే సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ నేతలు తలారి రాజేంద్ర, సురేంద్రరెడ్డి తెలిపారు. 25 ఏళ్లల్లో ఇంత అభివృద్ధి చూడలేదని స్థానిక మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రసాద్, సురేంద్రరెడ్డి, శ్యారద, బాలకృష్ణ, మురళి పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక భరోసా



మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న మోహిత్‌రెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి

తిరుపతి రూరల్: స్వయం ఉపాధి కార్యక్రమాలతో మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుందని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. అవిలాల పంచాయతీ కార్యాలయంలో సీఎంఆర్ శిక్షణ కేంద్రం సహకారంతో మహర్షి అభ్యుదయ సేవాసంస్థ(మాస్) ఆధ్వర్యంలో అవిలాల, లింగేశ్వరనగర్, గాంధీపురం పంచాయతీల పరిధిలో ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు ఉచితం టైలరింగ్ మిషన్‌కు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కుట్టుమిషన్‌లపై బట్టలు కుడుతూ మోహిత్ రెడ్డి ఆకట్టుకున్నారు. సంస్థ అధ్యక్షుడు జ్ఞానశేఖర్‌రెడ్డి, అవిలాల, లింగేశ్వరనగర్ సర్పంచ్‌లు సీవీ రమణ, కోటేశ్వరరావు, ఎంపీటీసీ హరి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

కొబ్బరి మొక్కల పంపిణీ

పాకాల: గానుగపెంట పంచాయతీలో చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రతి ఇంటికి రెండు కొబ్బరి మొక్కలను మంగళవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తన సొంత నిధులతో ప్రతి ఇంటికి రెండు కొబ్బరి మొక్కలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఈ మొక్కలను సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి, సర్పంచ్ ఎస్.భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ బి.రవి, మొగరాల డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

జాబ్‌కార్డుదారులందరికీ పని కల్పించాలి

రామచంద్రాపురం: ఉపాధి జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనికల్పించాలని డ్వామా అంబుడ్స్ పర్సన్ రాసరాయనాయుడు అన్నారు. మంగళవారం గంగిరెడ్డిపల్లిలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోజుకు రూ.272 కూలీ గిట్టుబాటు అయ్యేలా కొలతలు ఇవ్వాలని క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ప్రతి సచివాలయంలోనూ వర్షపునీటి నిల్వ గుంతను తీయించాలన్నారు. ఏపీఓ హంసవేణి, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

తిరుమలలో విద్య బాగుంది సార్

తిరుమల: తిరుమలలో విద్య బాగుంది సార్ అని ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి తెలిపారు. మంగళవారం తిరుమలలోని సచివాలయానికి ఆయన వెళ్లారు. ఈ క్రమంలో ఎస్వీ హైస్కూల్ విద్యార్థులు కనిపించగా విద్య గురించి ఆరా తీశారు. ఎస్వీ హైస్కూల్‌లో విద్య చాలా బాగుందని, విద్యార్థులకు కావలసిన మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని విద్యార్థులు వివరించారు. వైఎస్సార్‌సీపీ నేత చిన్నముని పాల్గొన్నారు.

27న నిరసనలు

తిరుపతి కల్చరల్: టీటీడీ ఆటవీ కార్మికుల రిలే దీక్షలు చేపట్టి వెయ్యి రోజులు పూర్తి అయిన నేపథ్యంలో వారి పోరాటానికి సంఘీభావంగా ఈనెల 27న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో సీఐటీయూకు అనుబంధంగానున్న అన్ని కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు.

స్థలం కబ్జాకు యత్నం

- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

తిరుపతి మంగళం: మంగళం తిరుమలనగర్ పంచాయతీ పీఎస్ గార్డెన్స్ వద్ద ఉన్న కాలువ పోరంబోకు స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు కబ్జారాయుళ్లు ప్రయత్నించారు. కాలువ పోరంబోకు స్థలంలో మంగళవారం అక్రమ నిర్మాణాలు చేపట్టేందుకు జేసీబీతో శుభ్రం చేశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అక్కడికి చేరుకుని కబ్జారాయుళ్లను అడ్డుకున్నారు. మరోసారి కబ్జాకు ప్రయత్నిస్తే జేసీబీని సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు పెడతామని అర్బన్ తహసీల్దార్ హెచ్చరించారు.

గడప గడపలో సంక్షేమ లబ్ధిదారులే!

- వచ్చే ఎన్నికలతో చంద్రబాబు, పవన్ పార్టీలు భూస్థాపితం
- గడప గడపలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి మంగళం: గడప గడపలో జగనన్న సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులే అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. తిరుపతి 9వ డివిజన్ కొర్లగుంటలో మంగళవారం కార్పొరేటర్ ఆదం లీలావతి, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మహ్మద్‌ఖాసీమ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగేళ్ల పాలనలో జగనన్న అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి వివరించి బుక్‌లెట్లను అందజేశారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీల్లో 92శాతం అమలు చేసి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. చంద్రబాబులా అధికారంలోకి రావడం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని తుంగలో తొక్కే నాయకుడు జగనన్న కాదన్నారు. ప్రజలకు అత్యంత చేరువై సంక్షేమ పథకాలను అందిస్తున్న వలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. జగనన్న వలంటీర్ల ద్వారా డేటా సేకరిస్తున్నారని ఆరోపించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. నాలుగన్నరేళ్లల్లో 98శాతం హామీలు నెరవేర్చిన జగనన్నను ప్రజలంతా ఆరాధ్యదైవంగా కొలుస్తున్నారన్నారు. 2024 ఎన్నికలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ పార్టీలు భూస్థాపితం కావడం తథ్యమన్నారు. టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుబాల, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుపతి మునిరామిరెడ్డి, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్లు వేమూరి జ్యోతిప్రకాష్, వెంకటేష్‌రాయల్, పార్టీ నేతలు గఫూర్, దూది శివకుమార్, పాండురాయల్, రాజురాయల్, గంగమ్మ ఆలయ బోర్డు సభ్యుడు వెంకటేష్‌రాయల్, ధనశేఖర్, వసంతమ్మ, భారతి, అణు, రమణమ్మ, శ్యామల పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమం కోసమే జగనన్న సురక్ష



పేరూరులో సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సర్పంచ్ దామినేటి కేశవులు

- చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ప్రతి ఇంటా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం ప్రతి నిత్యం కృషి చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలో తిరుపతి రూరల్ మండలంలో పేరూరు, తనపల్లి పంచాయతీలలో, రామచంద్రాపురం మండలం గంగిరెడ్డి పల్లిలో, చంద్రగిరి మండలం రామిరెడ్డి గారి పల్లి, తొండవాడ, చంద్రగిరి-1 సచివాలయం, పాకాల మండలం గానుగపెంట పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో 6,119 సర్టిఫికెట్లను ఉచితంగా మోహిత్ రెడ్డి అర్హులకు అందజేశారు. పేరూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగనన్నతోనే ప్రజాహిత పాలన సాధ్యమని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 98 శాతం అమలు చేశారని కొనియాడారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా సీఎం జగనన్న ఆశయ సాధనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు



జీవకోనలో లబ్ధిదారులతో ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్లు

- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి తుడా: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పాలన చేస్తున్నారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక జీవకోన, ప్రకాశం రోడ్డులోని వార్డు సచివాలయ ప్రాంగణాల్లో నిర్వహించారు. ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ ధ్రువీకరణ పత్రాలను మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూమన మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు గడిచిన నాలుగేళ్లలో జగనన్న ప్రభుత్వం రూ.3.35 లక్షల కోట్లను నేరుగా అకౌంట్లోకి జమ చేసిందన్నారు. చంద్రబాబు గత ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల కోసం కేవలం రూ. 7వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. మంచి చేసే జగనన్నకు మనమంతా అండగా నిలబడితే భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు మన ముంగిటికే వస్తాయన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో చిత్తు కాగితంలా భావిస్తాడని దుయ్యబట్టారు. చివరి ప్రయత్నంగా చంద్రబాబు ఎన్నో ప్రయత్నాలు చేస్తారని ప్రజలు ఎవ్వరు వాటిని నమ్మవద్దని పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు సంధ్యా యాదవ్, తిరుత్తణి శైలజ, అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, తహసిల్దార్ వెంకటరమణ, నేతలు తిరుత్తణి వేణుగోపాల్, తలారి రాజేంద్ర, బాలిశెట్టి కిశోర్, రఫి హిందూస్థాని, పునీత, శ్యామల, కో ఆర్డినేటర్లు పి.రవి, శశి పాల్గొన్నారు.

మేలు చేశామనుకుంటే ఆదరించండి

- చెవిరెడ్డి లక్ష్మి



మంగళంలో గడప గడపలో ఆత్మీయ పలకరింపులో చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి మంగళం: ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబం మీకు మేలు చేశారని అనుకుంటే వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని చెవిరెడ్డి లక్ష్మి పంచాయతీ ప్రజలను అభ్యర్థించారు. మంగళం గ్రామ పంచాయతీలోని ఎస్‌సీబీ కాలనీ, మంగళం క్వార్టర్స్ ప్రాంతాల్లో మంగళవారం మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, సర్పంచ్ గంగారపు వరలక్ష్మి, రాంబాబు ఆధ్వర్యంలో చెవిరెడ్డి లక్ష్మి గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మికి హారతులు పట్టి నీరాజనం పలికారు. చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. బీటీఆర్ పురానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గోపాలయ్యకు ప్రమాదంలో కాలు విరిగి మంచం పట్టాడు. విషయం తెలిసి ఆమె వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం రూ.5 వేలు తక్షణ సాయంగా అందించారు. డివిజన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, సప్తగిరికాలనీ, రణధీర్‌పురం, తిరుమలనగర్ పంచాయతీల అధ్యక్షులు శివశంకర్ రాజు, లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిలమంద హరికృష్ణ, ఎంపీటీసీలు లక్ష్మి, లక్ష్మయ్య, నేతలు రాంబాబు, గోపి పుష్పరాజ్, విజయమ్మ, దినేష్, రేవతి, లత, ఉమాపతి, కన్నయ్య, సుధాయాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా దండు మారెమ్మ జాతర

- సారె సమర్పించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి



అమ్మవారికి సారె తీసుకెళుతున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

రామచంద్రాపురం: మండలంలోని కమ్మపల్లి పంచాయతీ పరిధిలోని మహంతువారిపల్లిలో జరుగుతున్న దండు మారెమ్మ జాతరలో మంగళవారం చంద్రగిరి ఎమ్మెల్యే డా. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అమ్మవారికి సారె సమర్పించారు. గ్రామస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు భానుకుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

ప్రతిఒక్కరికీ ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్ఆర్ కమ్మపల్లి, అనుప్పల్లి గ్రామాల్లో ఉచిత హెల్త్ చెకప్ క్యాంపు నిర్వహించారు. హెల్త్ చెకప్‌లకు వచ్చే అందరికీ మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. 43 రకాల టెస్టులను ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు అభినయ్, ముద్రనారాయణ

తిరుపతి తుడా: రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి అన్నారు. నాడు గాంధీ కన్న గ్రామ స్వరాజ్య కలలను నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయాలతో సాకారం చేశారని కొనియాడారు. స్థానిక 7వ డివిజన్ ప్రాంతంలో మంగళవారం నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు అభినయరెడ్డి, ముద్ర నారాయణలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సచివాలయ వ్యవస్థ వారధిగా నిలిచిందన్నారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలు సంతృప్తికర సేవలు పొందుతున్నారన్నారు. తిరుపతి టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, కార్పొరేటర్లు కేతం జానకి, పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీఈ సంజయ్‌కుమార్, 7వ డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిమటా రమేష్, నేతలు జ్యోతిప్రకాష్, తలారి రాజేంద్ర, శ్యామల, రఫీ హిందూస్థాని పాల్గొన్నారు.

కెనడీ నగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభం

స్థానిక 12వ డివిజన్లో రూ.97 లక్షలతో నిర్మించిన బీటీ, సీసీ రోడ్లను ఎమ్మెల్యే భూమన ప్రారంభించారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజినేయులు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ అమరనాథ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వెంకటమునిరెడ్డి, సాకం ప్రభాకర్, శ్యామల పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీల జోలికొస్తే తీవ్ర పరిణామాలు

తిరుపతి కల్చరల్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జోలికొస్తే జనసేన పార్టీకి రాజకీయ సమాధి కడతామని వైఎస్సార్ వీరాభిమాని బొమ్మగుంట రవి తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాళహస్తిలో జరిగిన సంఘటనలో నిజానిజాలు తెలుసుకోకుండా తన కార్యకర్తను కొట్టారంటూ ఒక పార్టీ అధినేత పవన్ కల్యాణ్ 600 కిలోమీటర్లు దండయాత్రతో వచ్చి ఫిర్యాదు చేయడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా కుల రాద్ధాంతాలు మానాలని లేని పక్షంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. కె.కృష్ణమూర్తి, చెంగల్రాయులు, లోకనాథం, రమణ పాల్గొన్నారు.

ఉజ్వల భవితకు పునాది వేయాలి

తిరుపతి కల్చరల్: దివ్యాంగ పిల్లల పట్ల వివక్ష వీడి ప్రాథమిక స్థాయి నుంచే వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని రాస్ ఎడ్యుకేషనల్ క్షేత్ర ఉపాధ్యాయురాలు రహానాబేగం పిలుపునిచ్చారు. మంగళవారం దొడ్డాపురంలోని నగర పాలక సంస్థ పాఠశాలలో సెన్సిటైజేషన్ ఆన్ డిజబిలిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపుదాం నినాదంతో విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. హెచ్‌ఎం జ్యోతి పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రతిభకు పురస్కారాలు

- తిరుపతి డిపోలో 18 మందికి అవార్డులు



అవార్డులు అందుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

తిరుపతి అర్బన్: వృత్తిలో ప్రతిభ చూపిన తిరుపతి డిపోలోని 18 మంది ఉద్యోగులకు డిపో మేనేజర్ బాలాజి మంగళవారం తిరుపతి గ్యారేజ్‌లో ఉత్తమ పురస్కారాలను అందజేశారు. ప్రధానంగా రాబడిలో ముందు వరుసలో ఉన్న ఇద్దరు కండక్టర్లు, ఇంధనం ఆదా చేసిన డ్రైవర్లు పది మందికి, సర్వీసులను కండిషన్‌లో ఉంచిన ఆరుగురు మెకానిక్స్‌కు పురస్కారాలు దక్కాయి.

ప్రధాని మోదీని గద్దె దింపాలి

తిరుపతి కల్చరల్: రాష్ట్రానికి ద్రోహం చేసి అభివృద్ధికి ఏ మాత్రం సహకరించని ప్రధాని నరేంద్ర మోదీ వ్యతిరేకతను ఎండగడుతూ గద్దె దింపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ నగర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని దుయ్యబట్టారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 6వ తేదీ వరకు బస్సు యాత్ర కొనసాగించి తిరుపతిలో బహిరంగ సభ నిర్వహించాలని తెలిపారు. సీపీఐ నేతలు విశ్వనాథ్, రాధాకృష్ణ, శ్రీరాములు, సీహెచ్.శివ, పద్మానాభరెడ్డి, లక్ష్మి, మహేంద్ర, మునీశ్వర్ పాల్గొన్నారు.

ఆలయంలో అభివృద్ధి పనుల వేగవంతం



మాట్లాడుతున్న చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి గ్రామ దేవత మూలస్థానమ్మ ఆలయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ యారాశి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆలయ ఆవరణలో మంగళవారం పాలకమండలి సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణ పనులు, రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా ప్రహరీ గోడ నిర్మాణపనులు చేపడతామన్నారు. ఇందులో భాగంగా ఈనెల 21న అమ్మవారి బాలాలయ మహోత్సవం నిర్వహించి పనులకు శ్రీకారం చుడతామన్నారు. పాలక మండలి సభ్యులు, భక్తులు, దాతలు సహకరించాలని ఆయన కోరారు. ఈఓ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.